క్లుప్తంగా

వాహనాల తనిఖీ



కాకుమాను: వాహన చోదకులు వాహనానికి సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని ఎస్‌ఐ ఎస్.రవీంద్ర అన్నారు. మండల కేంద్రం కాకుమాను శివారులో ఆదివారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు తప్పని డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఆటోవాలాలు పరిమితికి ప్రయాణికులను ఎక్కిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్టీఆర్ స్టేడియంలో మాతృ దినోత్సవం



నగరంపాలెం: మాతృమూర్తి పాదాల చెంతనే స్వర్గం ఉందనేది నిజమని లాఫింగ్ క్లబ్ అధ్యక్షుడు షేక్ లాల్‌వజీర్ అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బృందావన్‌గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తల్లిని ఆదరించాలని, చివరి దశలో జాగ్రత్తగా చూడాలని అన్నారు. తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్చవద్దని కోరారు. అనంతరం 85 ఏళ్ల షేక్ రహంతున్నీసా, 79 ఏళ్ల చందు హనుమయమ్మను సత్కరించారు. కార్యక్రమంలో ధర్మ కిషోరి, కృష్ణవేణి, వై.లక్ష్మి, వై.సంధ్య, షేక్ సాధిక్, అబ్దుల్‌ఖాదర్, కమల పాల్గొన్నారు.

అవగాహన సంస్థలో..



లక్ష్మీపురం: అమ్మ రుణం తీర్చకోలేనిదని రచయిత్రి ఏవీకే సుజాత అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ప్రపంచ మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అమ్మని ఆనందంగా చూసుకోవాల్సిన బాధ్యత కడుపున పుట్టిన బిడ్డకి ఎంత ఉందో సమాజానికి అంత ఉందన్నారు. విశ్రాంత అధ్యాపకురాలు జయశ్రీ మాట్లాడుతూ అమ్మ భాషకు అందని భావమని, ఎన్ని జన్మలైనా తీర్చుకోలేని రుణమని, కనిపించే దైవమని అన్నారు. పిల్లలు ఎంత ఎదిగినా తల్లి మనసు మాత్రం ఆకాశమంత ఎత్తుకు ఉప్పొంగిపోతుందన్నారు. అనంతరం రచయితలు, గాయకులను సత్కరించారు.

వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ



గుంటూరు ఎడ్యుకేషన్: శ్రీనగర్ ఏడోలైనులోని మాతృశ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు, పండ్లు ఆదివారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జేపీ వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా క్లబ్ మాజీ గవర్నర్ విజయ్‌చంద్, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా ఒకటో గవర్నర్ పరుచూరి గోపీచంద్ మాట్లాడుతూ క్లబ్ తరఫున పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కేబినెట్ కోశాధికారి వి. వెంకటసుబ్బయ్య, సభ్యులు పవన్, ఫణి, బాషా పాల్గొన్నారు.

ఆలయం వద్ద పోలీసుల బందోబస్తు



పట్నంబజారు: గుంటూరు ఈస్ట్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ 2వ లైనులోని ఒక స్థల వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకున్న నేపథ్యంలో పోలీసులు ఆదివారం బందోబస్తు నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని తాళ్లాయపాలెం శివస్వామి వస్తున్నారని సమాచారం అందటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా ఈస్ట్ ఏఎస్పీ నిచికేత్‌షలేక్, పాత గుంటూరు సీఐ ఎంవీ సుబ్బారావు, లాలాపేట సీఐ ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో పికెట్ ఏర్పాటు చేశారు. సాయంత్రం వరకు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా హనుమజ్జయంతి



చేబ్రోలులోని ప్రసన్నాంజనేయస్వామి



పొన్నూరు మండలం నండూరులో..



పొన్నూరులో మజ్జిగ పంపిణీ చేస్తున్న పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

చేబ్రోలు: మండల కేంద్రమైన చేబ్రోలులో హనుమజ్జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చారిత్రక ప్రసిద్ధి చెందిన చేబ్రోలు ఆదికేశవ స్వామి దేవస్థానం ప్రాంగణంలోని దక్షిణముఖ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో సువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి కల్యాణోత్సవం అర్చక బృందం ఘనంగా నిర్వహించారు. దేవదాయశాఖాధికారి పోతుల రామ కోటేశ్వరరావు పర్యవేక్షించారు. హనుమజ్జయంతి వేడుకల సందర్భంగా చేబ్రోలు ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం ఉత్సవాలకు హాజరైన వందలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.

మండల పరిధిలోని శలపాడులోని కోదండరామస్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు గంజాం మహేంద్ర శర్మ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ప్రత్యేక పూజలు, విశేష కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చేబ్రోలు బ్రహ్మ గుడి సమీపంలోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో హనుమత్‌జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. మండలంలోని వేజండ్ల, సుద్దపల్లి, వీరనాయకునిపాలెం, కొత్తరెడ్డిపాలెం గ్రామాల్లో హనుమజ్జయంతి వేడుకలను ఆయా చోట్ల ఘనంగా నిర్వహించారు.

నండూరులో....

పొన్నూరు రూరల్ మండల పరిధిలోని నండూరులోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో కల్యాణ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి లక్ష తమలపాకులతో అర్చనలు చేశారు. హనుమత్ పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో హనుమజ్జన్మ కథ, పంచ హారతులు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది.

వీరాంజనేయస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే కిలారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పొన్నూరు పట్టణంలోని సహస్ర లింగేశ్వరస్వామి మరియు వీరాంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమంలో పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య, సరస్వతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పెదకాకాని వై జంక్షన్ ఆలయంలో చందన అలంకరణ

పొన్నూరు పట్టణంలో వేసవి దృష్ట్యా జీబీసీ ప్రధాన రహదారి పక్కన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రారంభించారు. ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ప్రధాన రహదారి పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు ఎండ వేడి నుంచి తాత్కాలిక ఉపశమనం కోసం గొడుగులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు, మార్కెట్ యార్డు చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, దాసరి నారాయణరావు, నాగసూరి ప్రతాప్ కుమార్, యర్రంశెట్టి రామకృష్ణ, గోపి పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు తదితరులు

గుంటూరు రూరల్‌లో..

గుంటూరు రూరల్: భక్తుల భయాలను తీర్చి వారికి విజయాలను సొంతంచేసే దేవుడు మన అభయ ఆంజనేయస్వామి అని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు తెలిపారు. ఆదివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నగర శివారుల్లోని ఏటుకూరు బైపాస్‌లో ఉన్న 79 అడుగుల అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మేయర్‌కు సాదర స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాసరి దుర్గాలక్ష్మి, వాసు, గేదెల నాగరంగమణి, రమేష్, ఈర్ల గురవయ్య, దేవాలయం చైర్మన్ బండారు సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు రేగుల రఘురామయ్య, కొత్త మహేశ్వరరెడ్డి, గోపి, తన్నీరు నాగరాజు, చిమట చిదంబరరావు పాల్గొన్నారు.

పెదకాకానిలో..

పెదకాకాని: సూర్యభగవానుడి నుండి జ్ఞానాన్ని సముపార్జించి ధర్మాచరణకు స్వామి భక్తికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ప్రభాదివ్యకారుడు వాయుపుత్రుడు ఆంజనేయుడు అని అర్చకులు గూడూరి హనుమత్‌శాస్త్రి అన్నారు. హనుమత్ జయంతి పర్వదినం పురస్కరించుకుని ఆంజనేయస్వామికి ఆదివారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. పెదకాకాని వై జంక్షన్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో మహా గణపతి పూజ, నవగ్రహ పూజలు చేశారు. అష్టోత్తర కలశ ఆవాహన, విశేష ద్రవ్యములతో పంచామృతంలతో అభిషేకపూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామిని విశేషంగా చందనంతో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు కల్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు చింతా రాధాకృష్ణ, ఇండ్ల లక్ష్మయ్య, గంగాధరరావుల పర్యవేక్షణలతో, పలువురు భక్తుల సహకారంతో ఆలయానికి వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, అన్న సంతర్పణ జరిగింది. అలానే మండలంలోని అభయాంజనేయస్వామి ఆలయాలలో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పెదకాకాని శివాలయంలోని ఆంజనేయస్వామికి పూజా కార్యక్రమాల అనంతరం మల్లాది నాగమల్లేశ్వరరావు సహకారంతో భక్తులందరికీ అన్న సంతర్పణ జరిగింది.



హనుమత్ జయంతి సందర్భంగా పూజల్లో పాల్గొనేందుకు ఆలయానికి చేరుకున్న భక్తులు

రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెదకాకాని: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అనుమర్లపూడిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధర ప్రకారం రైతులు పంటను అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, మాజీ సర్పంచి దానబోయిన పాములు, పార్టీ నాయకులు చాగంటి మరళిమోహన్‌రెడ్డి, ఉప్పలపాడు పీఏసీఎస్ చైర్‌పర్సన్ శివాబత్తిన దయానంద్, సభ్యుడు పల్లెంపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి గోగినేని కిషోర్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్‌వీ శివాజీ, వీపీఏలు పీవీ జ్యోస్న్న, వల్లూరి విజయలక్ష్మి, వై.గోపి పాల్గొన్నారు.



అనుమర్లపూడిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు తదితరులు

అ'పూర్వ' కలయిక



పాఠశాల అధ్యాపకులతో 1985-1986 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

పెదనందిపాడు: చిన్ననాటి స్నేహితులు కలుసుకున్నారు. ఎప్పుడో చదువుకుని వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు. 37 ఏళ్ల తరువాత వీరి కలయికకు పాఠశాల వేదికైంది. పెదనందిపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 1985–1986 పదో తరగతి విద్యార్థుల సమావేశం ఆదివారం నిర్వహించారు. పాఠశాల రోజులను నెమరవేసుకున్నారు. అల్లరి చేష్టలను గుర్తు చేసుకుని ఆనందించారు. విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.

అత్యాధునిక సాంకేతికత అవసరం

నగరంపాలెం: గుంటూరు నగర నడిఒడ్డున అధునిక సాంకేతిక, మౌలిక సౌకర్యాలతో రాయల్ ఓక్స్ అపార్ట్‌మెంట్స్‌ను నిర్మించడం సంతోషంగా ఉందని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు అన్నారు. స్థానిక చంద్రమౌళినగర్ 2/2వ అడ్డరోడ్‌లో రాయల్ ఓక్స్ అపార్ట్‌మెంట్స్ భూమి పూజ ఆదివారం నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో నూతన, ఆధునాతమైన హంగులతో నిర్మితమవుతున్న అపార్ట్‌మెంట్స్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంస్థ అధినేత నూనె రవేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా అమెరికాలో ఉంటూ, ఐటీ/ రిటైల్ రంగంలో అపారమైన అనుభవం ఉందని అన్నారు. ప్రస్తుతం ఉన్నత విలువలతో స్వదేశంలోనూ వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గృహ నిర్మాణ రంగంపై ఉన్న మక్కువతో ఉన్నత ప్రమాణాలతో, అనుభవ/ఎలైన బృందంతో గోల్డెన్ కీ కన్‌స్ట్రక్షన్స్(వుయ్ బిల్డ్ యువర్ డ్రీమ్స్)ను గుంటూరులో స్థాపించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా పలకలూరులో బ్లూబెర్రి 10 ప్లాట్స్ (డబుల్ బెడ్ రూమ్ ప్లాట్స్), రాజేంద్రనగర్‌లో ఓక్ ట్రీ 10 ప్లాట్స్ (త్రీ బెడ్ రూమ్ ప్లాట్స్) అని, ప్రస్తుతం రాయల్ ఓక్స్ ఐదు అంతస్తుల్లో అయిదు ప్లాట్స్ (4 బెడ్ రూమ్ ప్లాట్స్) అని పేర్కొన్నారు.



భూమి పూజ కార్యక్రమంలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

యువత స్వచ్ఛంద రక్తదాతలుగా ఎదగాలి

ప్రజా వైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ శేషయ్య

గుంటూరు ఎడ్యుకేషన్: ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు యువతరం స్వచ్ఛంద రక్తదాతలుగా ఎదగాలని ప్రజా వైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ శేషయ్య పేర్కొన్నారు. ఆదివారం సాయిబాబా రోడ్డులోని జీవీఆర్‌ఎస్ మహిళా కళాశాలలో మానవత సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ శేషయ్య మాట్లాడు తూ తరచూ రక్తదానం చేయడం వలన పలు శారీక రుగ్మతలు తొలగిపోతాయని, రక్తదానం వలన ఎ టువంటి అనారోగ్య సమస్యలు రావని వాటిపై ఉ న్న అపోహలకు స్వస్తి పలకాలన్నారు. డాక్టర్ ప్రభా వతి మాట్లాడుతూ జీజీహెచ్ బ్లడ్‌బ్యాంక్‌కు రక్తం కొరత ఉందని, మానవత సంస్థ వంటి స్వచ్ఛంద సేవా సంస్థలు విరివిగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా రక్తాన్ని సమకూర్చేందుకు కృషి చేయాలని కోరారు. మానవత సంస్థ అధ్యక్షుడు నల్లమోతు రామారావు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్నవారికి చేతనైన సహాయాన్ని చేస్తామని తెలిపారు. సంస్థ చైర్మన్ పి.రమేష్ మాట్లాడుతూ జీవీఆర్‌ఎస్ కళాశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందనీయమన్నా రు. కార్యక్రమంలో కార్యదర్శి వై.రమణబాబు, ఉ పాధ్యక్షుడు పి.గురువారెడ్డి, జీవీఆర్‌ఎస్ విద్యాసంస్థల అధ్యక్షురాలు భువనేశ్వరి, ప్రిన్సిపాల్ సునీల్, సీహెచ్ శివాజీ, యు.సాంబశివరావు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ శేషయ్య, పక్కన డాక్టర్ ప్రభావతి

16న ఆదర్శ గురువుకు ఆత్మీయ సన్మానం

గుంటూరు రూరల్: తమకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో ఉన్నత స్థితిలో ఉండేందుకు కృషిచేసిన తమ ఆదర్శగురువు పాతూరి కోటేశ్వరరావుకు ఈనెల 16వ తేదీన ఆత్మీయ సన్మానం, గ్రంథమహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ తెలిపారు. ఆదివారం నగరంలోని భాష్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం బ్రోచర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ చదువుకున్న జేకేసీ కళాశాలలో ఆనాడు ప్రొఫెసర్‌గా పనిచేసిన పాతూరి కోటేశ్వరరావు ఎందరికో ఆదర్శ గురువని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యభ్యాసానికి వచ్చిన తమ లాంటి ఎందరికో మంచి మార్గదర్శకం చూపి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఇంజినీర్లు, డాక్టర్లు అయ్యేందుకు ఆయన చూపిన మార్గం ఎంతో ఉపయోగపడిందని వివరించారు. అదే విధంగా ఆయన శిష్యులలో ఎక్కువ మంది విద్యా వ్యవస్థలో ఉన్నందున అందరూ కలిసి గురుదక్షిణగా కోటేశ్వరరావు దంపతులను సన్మానించుకునేందుకు ఆహ్వాన కమిటీ నిర్ణయించిందన్నారు. సన్మాన కార్యక్రమానికి ఆయన శిష్యులు దేశవిదేశాలనుంచి వస్తున్నారని తెలిపారు. ఆయన శిష్యులు అందరూ ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్ 2లోని శ్రీకన్వెన్షన్‌లో ఉదయం 9 గంటలకు జరిగే గ్రంథ మహోత్సవం, సీడీ ఆవిష్కరణ, పద్యం ప్రదాన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.సుధాకర్, ఎం.శ్రీనివాసరావు, డాక్టర్ సీ శివకోటేశ్వరరావు, డాక్టర్ పీ కిరణ్, జీ వీరేంద్ర, ఎం.శేషగిరిరావు, లక్ష్మీకోటేశ్వరరావు, ఆర్.సాంబశివరావు, ఆర్.సీతారామారావు, గోగినేని విజయకుమార్, కె.వంశీకృష్ణ, పాల్గొన్నారు.



సన్మాన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న భాష్యం సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ తదితరులు

ఉచితంగా నిత్యావసరాల పంపిణీ

పట్నంబజారు: పొన్నూరు రోడ్డులోని అంజుమన్ ఇస్లామియా హైస్కూల్‌లో అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహించారు. తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా పాల్గొని మాట్లాడుతూ అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో పేదలను ఆదుకునే దిశగా 400 మందికి ఉచితంగా ఖత్నా కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. అనంతరం ఖత్నా చేయించుకున్న చిన్నారుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షులు అబ్దుల్‌కర్నుమా, మిర్చియార్డు చైర్మన్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల్లో భాగంగా 4వ డివిజన్ పాతగుంటూరు, 14వ డివిజన్ ఉడా రోడ్డు హిందూ శ్మశాన వాటికకు తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికలను రూ.2.75 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్, గ్యాస్ ఆధారిత దహన సంస్కరణలు, ఇతర అనేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్‌లు షేక్ సజీల, వనమా బాలవజ్ర బాబు, కార్పొరేటర్‌లు వేముల జ్యోతి, మెహమూద్, రామనబోయిన అజయ్, శ్రీను, రవి, ఆబీద్, మీరావలి, యిర్రి సాయి, బికారి, పోలవరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఖత్నా కార్యక్రమంలో సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా

సానియాకు ఉజ్వల భవిష్యత్

గుంటూరు ఎడ్యుకేషన్: పేద కుటుంబంలో ప్రతిభావంతురాలిగా ఎదిగిన సానియాకు ఉజ్వల భవిష్యత్ ఉందని రోటరీ క్లబ్ ఎలెక్ట్ అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలంగాణ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో బైపీసీ విభాగం నుంచి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచిన సానియాకు అభినందన సభ ఆదివారం ఎస్వీఎన్ కాలనీలోని ఓ హోటల్లో నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుడు ఎండీ రెహమాన్ కుమార్తె సానియా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపడం అభినందనీయమన్నారు. ఉన్నత విద్యకు ఫీజులు చెల్లించే స్తోమత లేని పేద విద్యార్థులకు చేతనైన సహాయాన్ని చేస్తున్నామని, దీనిని అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మైనార్టీ కుటుంబానికి చెందిన సానియా ప్రతిభావంతురాలిగా ఎదిగిన తీరు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మద్దినేని సుధాకర్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సభ్యులు సరిపూడి అనిల్, రాజశేఖర్, స్రవంతి, జ్యోతిర్మయి వంశీ, వీరయ్య, డాక్టర్ రాకేష్, షాజహాన్, సురేష్, ప్రభాకర్, డాక్టర్ వీరశేఖర్, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థిని సానియాను అభినందిస్తున్న కొమ్మాలపాటి శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాస్ తదితరులు

వైద్యం వ్యాపారంగా మారటం విచారకరం

జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు వి.బ్రహ్మారెడ్డి



లక్ష్మీపురం: వైద్యం వ్యాపారంగా అతి తక్కువ కాలంలోనే రూ.కోట్ల కొద్దీ లాభం ఆర్జించే పెట్టే పరిశ్రమగా రూపొందటం విచారించదగ్గ అంశమని జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు వి.బ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తిలో డబ్బు సంపదనే ప్రాథమిక సూత్రమై పోయిందని, డాక్టరుకూ పేషంట్లకు మధ్య ఉన్న పూర్వపు సంబంధాలు ప్రస్తుతం కనుమరుగైపోతున్నాయని పేర్కొన్నారు. కుటుంబ వైద్యుడు మాయమయ్యాడని, జనరల్ డాక్టర్ల సిఫారసు లేకుండా స్పెషలిస్టులు పేషంట్లను చూడటం సర్వసాధారమై పోయిందన్నారు. అనంతరం పలువురు సంస్థ సభ్యులు, కార్యదర్శి కొండాశివరామిరెడ్డి చర్చలో ప్రసంగించారు.

ఉచిత మోడల్ లా సెట్‌కి విశేష స్పందన

పట్నంబజారు: ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మోడల్ లా సెట్ పరీక్షకు విశేష స్పందన లభించింది. నగరంలోని లక్ష్మీపురం మాంటిస్సోరి పాఠశాలలో ఉచిత మోడల్ లాసెట్ ప్రశ్నపత్రాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు కృష్ణ ఆవిష్కరించారు. జిల్లా నలుమూలల నుంచి మోడల్ టెస్ట్‌కు అభ్యర్థులు హాజరయ్యారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు వచ్చిన అభ్యర్థులకు న్యాయవాది పరిశపోగు అపర్ణ దేవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేటర్ గంధం హరి ప్రసాద్, బాపట్ల జిల్లా అధ్యక్షులు పల్లగొర్ల బాలసుబ్రహ్మణ్యం, న్యాయవాదులు రాజేష్‌లింగం, ఎం.స్వాతి పరుచూరి కుమారినంద పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

గుంటూరు ఈస్ట్: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటనపై నగరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. జోసఫ్‌నగర్ ఐదో లైన్‌కు చెందిన వి.కోటి, వినుకొండ మండలం శావల్యాపురానికి చెందిన కోమలి(23) తొమ్మిది సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. మూడు నెలల క్రితం జోసఫ్‌నగర్ ఐదో లైన్‌లో నివాసం పెట్టి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం కోమలి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. కోమలి తండ్రి చిన్నోడు మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం పోలీసులకు చేసిన ఫిర్యాదులో అల్లుడు కోటి కుమార్తె కోమలిని బలవంతంగా ఉరివేసి హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మదర్ థెరిసాకు నివాళి

పట్నంబజారు: పేదలు, నిరాశ్రయులు, నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలిచి, తన జీవితాన్ని అభాగ్యుల సేవకు అంకితం చేసిన మదర్ థెరిసా చిరస్మరణీయురాలని నగర డెప్యూటీ మేయర్ షేక్ సజీల చెప్పారు. మదర్స్ డేని పురస్కరించుకుని ఆదివారం లక్ష్మీపురం ప్రధాన రహదారిలోని మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అలరించిన శోభన్‌బాబు గీతాలు

నగరంపాలెం: స్థానిక అమరావతి రోడ్ లోని అన్నదాన సమాజం ఆడిటోరియంలో శ్రీశుభాంజలి కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 'శోభన్‌బాబు సూపర్ హిట్స్' సంగీత విభావరి నిర్వహించారు. విద్యాశాఖ ఏడీ ఆర్.నరసింహారావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. శోభన్‌బాబు చిత్రాల్లోని పలు గీతాలను కళావేదిక అధ్యక్షుడు, గాయకుడు మేకల పురుషోత్తమప్రసాద్, గాయకులు గాయత్రిదేవి, విజయలక్ష్మి అలపించారు. ప్రేక్షకులను పాటలు ఉత్తేజపరిచాయి. కార్యక్రమంలో వెంకాయమ్మ, సీహెచ్ రవి కాంత్, కృష్ణారావు, సి.శ్రీకాంత్, సత్రం చైర్మన్ పోకల వసంత్, సభ్యులు గణేష్, కె.వలి, బ్రహ్మం, బాలస్వామి, పి.మోహనరావు, టి.శ్రీనివాసరావు, శివయ్య పాల్గొన్నారు.

